నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 19 ఏప్రిల్ 2025
పేజీలు 8



# భక్తిశ్రద్ధలతో 'గుడ్ ఫ్రైడే'





**జిల్లా వ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు**

**ఒంగోలులో సిలువపై యేసుక్రీస్తును మోసిన క్రైస్తవ భక్తులు**

**జెఎంబి చర్చిలో సిలువలో క్రీస్తు పలికిన ఏడు మాటలపై వాక్య పరిచర్య**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుడ్ ఫ్రైడేను క్రైస్తవ సమాజం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లావ్యాప్తంగా చర్చీల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. శిలువులో యేసు క్రీస్తు పలికిన ఏడు మాటలను స్మరించుకుంటూ దైవ సేవలకులు వాఖ్య పరిచయ చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో అత్యంత వైభవంగా గుడ్ ఫ్రైడేను జరుపుకున్నారు.

జేఎంబి చర్చిలో...

అలాగే జేఎంబి చర్చ్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు శిలువుపై పలికిన చివరి ఏడు మాటలు స్మరించుకుంటూ సంఘం ఆధ్వర్యంలో వాక్య పరిచర్య పాస్టర్ డీజే ఆగస్టు ఆధ్వర్యంలో క్రీస్తు శ్రమలను గురించి వివరించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అలాగే ఒంగోలు పట్టణంలోని మరియు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా వివిధ చర్చిలలో గుడ్ ఫ్రైడే రోజుని భక్తిశ్రద్ధలతో పవిత్రంగా జరుపుకున్నారు.



శిలువుపై యేసుక్రీస్తును మోస్తూ...

సెయింట్ థెరిసా చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు సిలువ మోసే ఘట్టాన్ని గుర్తు చేశారు. ఒంగోలు ఆర్సీఎం చర్చి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు తిరిగి బస్టాండ్ సెంటర్ నుంచి పాత మార్కెట్ సెంటర్‌లోని ఆర్సిఎం చర్చి వరకు సిలువ మార్గం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ పిల్లి ఆంథోని దాస్, వికార్ జనరల్ ఫాదర్ మణి, సెయింట్ థెరీసా చర్చ్ ఫాదర్ డిఎస్ పాల్, సహాయక ఫాదర్ ప్రభుదాస్, సంఘ పెద్దలు, దళ సభ్యులు ఆర్సిఎం యూత్ వైర్ బృందం, సంఘస్తులు, క్రైస్తవులు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సన్నిధిలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామిని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్‌లు దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న దామచర్ల జనార్దన్‌కి పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆలయ వేద ఆశీర్వాద మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించిన తదుపరి, ఆలయ ఏఈవో రవీంద్ర బాబు స్వామి వారి పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## 20న ఒంగోలుకు ఎంపి మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 20వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు రానున్నట్లు కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 20, 21వ తేదీల్లో ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు షెడ్యూల్‌ను తెలిపారు. ఉదయం 8 గంటలకు ఒంగోలు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి ఒంగోలులో టిడిపి కార్యాలయంలో నిర్వహించు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొంటారు. 11కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 1 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 7.30కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 21వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు మార్కాపురంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామివారి బ్రహ్మోత్సవాలలో నిర్వహించు రథోత్సవంలో పాల్గొంటారని తెలియజేశారు.

## భూమి పూజలో మోపిదేవి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల కేంద్రం నిజాంపట్నంలో గ్రామ దేవత మెగధారమ్మ తల్లి ఉత్సవాలు కొద్ది రోజులలో జరుగునున్న నేపథ్యంలో భక్తులు ఆలయాన్ని దర్శించుకునే సందర్భంలో వారి సౌకర్యార్థం కోసం పొంగల్ షెడ్లు, స్నానాల గదులు నిర్మించుటకు మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మోగదారమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం భూపూజ నిర్వహించి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, ఆలయ కమిటీ అధ్యక్షులు కన్నా శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ మరక శ్రీనివాసరావు, బోటు యూనియన్ అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు, పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ మోపిదేవి మార్కండేయులు, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గోడౌన్, ఫిల్లింగ్ స్టేషన్ ప్రమాదాలపై నివారణకు అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బాగంగా 5వ రోజు శుక్రవారం బాపట్ల పట్టణంలోని కోన ఫిల్లింగ్ స్టేషన్, హెచ్.పీ గ్యాస్ గోడౌన్స్ ప్రాంగణంలో బాపట్ల అగ్నిమాపక కేంద్ర అధికారి వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాపట్ల అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అగ్నిమాపక అధికారి వై వెంకటేశ్వరరావు హెచ్.పీ గ్యాస్ గోడౌన్ సిబ్బందికి గ్యాస్ సిలిండర్ లీక్ అయినప్పుడు తీసుకునే జాగ్రత్తలు తెలియజేశారు. కోనా ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బందికి ఆఫీస్ బాయ్స్ కు పెట్రోల్ బంక్ లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ మునాఫ్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాండ్రను సన్మానించిన అంజుమాన్ కమిటీ సభ్యులు



బాపట్ల, మేజర్‌న్యూస్: తన మంచి మర్యాదలతోనే కాకుండా స్వతహాగా నీతి నిజాయితీ తో కూడిన నాయకత్వ లక్షణాలు మెండుగా కలిగి ఉండి, బాపట్ల జిల్లా పరిసర ప్రాంతాల ప్రజల మన్ననలు పొందటమే కాకుండా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మొదటి సారి జరిగిన ఎన్నికలలో తాండ్ర సాంబశివరావు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడటం సంతోష దాయకం అని బాపట్ల పట్టణ అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ కొనియాడారు. బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడిన తాండ్ర సాంబ శివరావు ను శుక్రవారం అంజుమన్ కమిటీ సభ్యులు, హెల్పింగ్ హ్యాండ్స్ యువతతో కలిసి శాలువా తో పుష్పగుచ్ఛలతోను ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో షేక్ అల్లావుద్దీన్, అబ్దుల్ గఫూర్, సయ్యద్ బాషా, మస్తాన్ వలి, అబ్దుల్ మజీద్, అబ్దుల్ రజాక్, అబ్దుల్ సిరాజ్, నిసార్ అహ్మద్, బాజీ, కరిముల్లా, ఇసాక్ మొదలగు అంజుమన్ కమిటీ సభ్యులు, హెల్పింగ్ హ్యాండ్స్ యువత, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ యం.శాంతా కుమారి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భట్టిప్రోలు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా భట్టిప్రోలు గ్రామం యావత్తు ఉదయం గం 7 గంటల నుండి మధ్యాహ్నం గం 12ల వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు.పెదపులి వర్రు సబ్ స్టేషన్ పరిధిలో పెదలంక, పెసర్లంక, గొరిగపూడి, ఓలేరు గౌడ పాలెం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉదయం 7 నుండి గం 12 ల వరకు ఉండదని ఆమె తెలిపారు.ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.

## రాష్ట్రస్థాయిలో ఉర్దూ విద్యార్థుల ప్రతిభ




రేపల్లె, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాల లో వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 10 మంది ఉర్దూలో 100కు 99 మార్కులు సాధించి సత్తా చాటారని అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ సయ్యద్ తాహేర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అహమదీయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసన అభినందన సభలో తాహెర్ మాట్లాడుతూ 2025 మార్చి లో జరిగిన సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూ తీసుకొని చదువుతూ ఉ ర్దూలో మార్కులు సాధించిన విద్యార్థులు రుమాన కౌసర్, మస్తానీ, కరిష్మా, సాదియా, ఆశా, రిహాన, కమల్, ఆయేషా, నూర్జహాన్, సాధికా, తహజీయం, రేష్మ సానియా సుల్తానా, ఫరీదా, సమీనా, లను అభినందించారు గత 15 సంవత్సరాలుగా వివిధ కళాశాలలో ఉర్దూ అధ్యాపకునిగా పని చేస్తున్న సయ్యద్ అక్బర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూ తీసుకొని ప్రోత్సహిస్తు అంకితభావంతో పనిచేస్తున్న ఉర్దూ ఉపాధ్యాయుడును విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అధ్యాపకులు అహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ తో పాటు పలు విద్యాసంస్థల అధ్యాపకులు అక్బర్ ను సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా మొహిద్దిన్ విద్యార్థు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రేపల్లె తాలూకా ప్రధాన కార్యదర్శి రాచాబత్తుని శ్రీనివాసరావు, ఉర్దూ ఉపాధ్యాయుడు అక్బర్ తదితరులు పాల్గొన్నారు .

## భక్తిశ్రద్ధలతో శుభ శుక్రవారం వేడుకలు






రేపల్లె, మేజర్‌న్యూస్: మానవులు చేసిన పాపముల కొరకై ఏసుప్రభువు కొరడాలతో దెబ్బలు తిని ఎన్నో బాధలు అనుభవిస్తూ సిలువ మ్రానిపై సిలువ వేయడం జరిగిందని ఆంధ్ర లూథరన్ ఇవాంజలికల్ టౌన్ చర్చి పాస్టర్ రెవరెండ్ పుట్టా అబ్రహం అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా లూథరన్ చర్చిలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు ఈ సందర్భంగా దైవజనులు రెవరెండ్ అబ్రహం మాట్లాడుతూ మానవులు చేసిన పాపముల కొరకే పాప విముక్తి కావాలని ఏసు సిలువలో మరణించారని తెలిపారు. గుడ్ ఫ్రైడే అంటే సరైన అర్థం తెలియక చాలామంది పండగలా భావిస్తారని ఇందుకు కారణం ఆ పదంలో 'గుడ్' అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడని ఏసుప్రభువు ను సిలువపై వ్రేలాడదీశారని ఆ రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలు స్తారని అన్నారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుసారని క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటూ ప్రార్థనలు చేస్తారని తెలిపారు. శుభ శుక్రవారంలో ఏదో మంచి ఉందని చాలా మంది భావిస్తారని కొం దరు యేసు ప్రభువు సమస్త మానవాళి చేసిన పాపాలకు తన ప్రాణాలు అర్పించి పునరుత్థా నుడై పునర్జన్మను పొందా డని తెలిపారు. ఈస్టర్ ముందు వచ్చే శుక్రవా రం రోజున గుడ్ ఫ్రైడే జరుపుకోవడం ఆనవా యితీగా క్రైస్తవ విశ్వాసులు భావిస్తారని ప్రార్థ నలు చేస్తారని తెలిపారు. ముఖ్యమైన ప్రవచనా లను ప్రజలకు విశ్వాసులకు తెలిపారు. ఏసు ప్రభువు మానవు లకు అద్భుతాలు చేయడానికి లోకానికి వచ్చారని మరణించి పునరుత్థానుడై పునర్జన్మను పొందాడని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు ద్రాక్ష రసం అందజేశారు.

## రేపు సీఎం చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆదివారం సాయంత్రం గం 6 లకు భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణము నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదినోత్సవ సందర్భం గా కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున భట్టిప్రోలు గ్రామంలోని తెలు గుదేశం పార్టీ, కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు అందరూ ఆదివారం సాయ oత్రం 6 గంటలకు భట్టిప్రోలు శ్రీ వాసవి కన్యకా పర మేశ్వరి దేవస్థానము వద్ద జరుగు ముఖ్యమంత్రి 75వ జన్మదిన మహోత్సవ కార్యక్రమానికి తప్పక విచ్చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచు న్నానన్నారు.ఈ కార్యక్రమ విషయాల్ని మన తోటి కార్యకర్తలకు అందరికీ కూడా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాయిబాబా ఈ సందర్భంగా కోరారు.

## విశ్వాసంతో దేవుని పట్ల మెలగాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు లూథరన్ క్రీస్తు దేవాలయంలో ఏసుక్రీస్తు శిలువ మీద పలికిన ఏడు మాటలు ధ్యాన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కూచిపూడి కన్న మాస్టర్ మాట్లాడుతూ దేవుని యందు విశ్వాస ముతో ఈ 40 రోజులు భక్తిశ్రద్ధలతో ఆచరించారని ఇంతటితో ఆగ కుండా ఎల్లకాలం అదే విశ్వాసంతో కొనసాగాలని అన్నారు.స్థానిక సంఘ కాపరి దాసరి రవీంద్ర వర్మ కూడిన సంఘానికి క్రీస్తు నీటితో పక్షాలన విజయోత్సవము ఆయన రక్తము చేత కడుగబడి ప్రపంచ పక్షా ళన జరిగిన రోజు, పండుగ రోజని అన్నారు.ఆయన రక్తము ద్వారా విజయోత్సవం జరిగిన రోజు అని సందేశం ద్వారా తెలియ పరిచారు.ఈ ఆరాధన కార్యక్రమాన్ని సంఘ పెద్దలు కనపర్తి విక్టర్ రవి వరప్రసాద్, కనపర్తి కోటేష్,జాలాది సామ్రాట్,కనపర్తి నాగేశ్వరరావు,లింగం శ్రీనివాస రావు, గుంటూరు నాంచారయ్య,లూథర్ పాల్,మంద్రు బిక్షాలు పాల్గొని సహకరించారు.



## భూమి పూజలో నామన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అగ్రహారం గంటా సాయి నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భవన నిర్మాణ మేస్త్రి గోపి, ఆమంచి చిన్న, సాయి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## మండల వైసిపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా కౌతరపు శివప్రసాద్



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన కౌతరపు శివప్రసాద్ నియమితుల య్యారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భట్టిప్రోలు మండల పార్టీ కమిటీని శుక్రవారం నియమించారు.తన నియామకానికి కారకులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ను శుక్రవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అశోక్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శివప్రసాద్ ను ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి,సయ్యద్ సిరాజుద్దీన్, మద్దుల గిరి,వేల్పూరి బాలసుబ్రమణ్యం(చిన్నారి),వేల్పూరి నాగేశ్వరరావు,కుందేటి రమేష్,తలకోల యలమంద,డి నాగమల్లేశ్వరరావు తదితరులు అభినందించారు.

## బొగ్గు లారీని ఢీకొన్న సిమెంట్ లారీ

అద్దంకి, మేజర్‌న్యూస్: బొగ్గు లోడు తో వెళ్తున్న లారీని సిమెంట్ లోడు లారీ ఢీకొన్న సంఘటన లో చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు గంటల పాటు కేబిన్ లో ఇరుక్కొని నరక యాతన పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం నామ్ రహదారి చక్రాయపాలెం సమీపంలో చోటు చేసుకుంది. సీఐ ఏ.సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు నడికుడి నుంచి గూడూరు కు బొగ్గు లారీ వెళ్తుంది. చక్రాయపాలెం దాటినా తర్వాత వెనుక చక్రాలు మరమ్మతుకు గురి కావడంతో రోడ్డుపై నిలిపాడు. మట్టపల్లి నుంచి నెల్లూరు వేళ్తున్న సిమెంట్ లోడు లారీ ముందు ఆగి ఉన్న లారీని గమనించక ఢీకొట్టింది. ఈ సంఘటన లో లారీ డ్రైవర్ నరేష్ నాయక్ కేబిన్ లో ఇరుక్కున్నాడు. విషయం తెలిసుకున్న సీఐ ఏ. సుబ్బరాజు, ఎస్సై రవితేజ రంగ ప్రావేశం చేశారు. కేబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ ను యంత్రాల సహాయంతో బయటకు తీసి అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స్య నిమితం ఒంగోలు తరలించారు.

సూర్య
www.suryaa.com



# అధ్వానంగా గణపవరం రహదారులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం పాలకులు నాయకులు అధికారులు మారుతున్నారు కానీ గణపవరం గ్రామంలోని ప్రధాన రహదారి మరమ్మత్తు మాత్రం ఏ ఒక్క నాయకుడు కూడా గ్రామ అభివృద్ధి వైపు దృష్టి సారించకపోవడం వలన గ్రామస్తులు గ్రామ ప్రజలు గ్రామానికి వచ్చే ప్రజలు పడుతున్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గంలోనికొన్ని గ్రామాలు కలిపి ఒక ప్యాకేజీలో పనులు ప్రారంభించి కొన్ని గ్రామాలు పూర్తిచేసి కాంట్రాక్టురుకు బిల్లులు రాక పోవడంతో గణపవరంలోని ప్రధాన రహదారిలో నిర్మాణం చేయవలసిన సిసి రోడ్డును నిలిపివేసి కాంట్రాక్టురు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో వర్షం వస్తే గణపవరం గ్రామానికి



వాహనాలు రాలేకపోతు న్నాయి. కారణం రహదారి అంతయు గతుకులతో బురద గుంటలతో కనీసం నడిచేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది వచ్చిపోయే మోటర్ సైకిళు పాదుచారులు వరదలో జారి బడి గాయాలపాలై కాళ్లు చేతులు విరిగి వైద్య చికిత్సలు చేయించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుదారులు సర్పంచిగా గెలుపొందితే మండలము జిల్లా పరిషత్తు అసెంబ్లీ నియోజక వర్గంలో ప్రత్యర్థ ఉపాధ్యాయుల వైకాపా అధికారం చేపట్టింది వచ్చే నిధులను గ్రామం లోని అంతర్గత రహదారులకు కాకుం డా చిల్లర పనులకు నిధులు ఖర్చుచేసి పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పం చులు సభ్యులు చేతులు దులుపుకు ంటున్నారు. నువ్వేమని అడిగితే ఒకరిపై ఒకరు విమర్శలు చేయడం తప్ప గ్రామము దృష్టి సారించాలన్న గ్రామ నాయకులు ఆలోచించడం లేదు దీంతో గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతు న్నారు. రానున్న స్థానిక సంస్థల్లో విజయ విధంగా కొనసాగితే అధికార పార్టీకి ప్రజలు దూరమయ్యే అవకాశం లేకపోలేదని గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికా రులు, గ్రామనాయకులు ఈ రహ దారిపై శ్రద్ధ తీసుకొని మరమ్మ త్తులు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## యడవల్లిలో ఫ్రైడే డ్రై డే

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొర్రప్రోలు, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని యడవల్లి సచివాలయం, గ్రామము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి నరెడ్లా మధుసూదన రావు, ప్రకాశం జిల్లా ఆదేశాల మేరకు ఫ్రైడే డ్రై డే, వడదెబ్బ గురించి చెంచు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కీటక జనిత వ్యాధులూ మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధుల నివారణకు ఇంట్లో, పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, ఫ్రిజ్‌లు, టైర్లు, కొబ్బరిబోండాలు,, ప్లాస్టిక్ వ్యర్థాలు, కూలర్‌లు, కుండలు, డ్రమ్ములు మొదలైన వాటిలో ప్రతి శుక్రవారం నిల్వ నీరు పారబోసి శుభ్రంగా తుడిచి ఎండబెట్టి వాడుకోవాలని సూచించారు. వాతావరణం లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని కూడా చెప్పారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దోర్నాల సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, సి.హెచ్.ఓ గౌస్ మొహిద్దీన్, సూపర్వైజర్ రాఘవేంద్ర రావు, ఆశా కార్యకర్తలు కోటేశ్వరి, పద్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల జీవనం దయనీయం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పేద కుటుంబాలు మధ్యతరగతి కుటుంబాలు పోషణ నిమిత్తం జానెడు పొట్ట చేత పట్టుకొని పిడికెడు మెతుకుల కోసం గ్రామ గ్రామాన గల వీడు భూముల్లో గొర్రెలు మేపుకుంటూ రైతులకు భూముల్లో గొర్రెలను రాత్రుల తోలి రైతులు ఇచ్చే కొద్దిపాటి డబ్బులకు జీవనం సాగిస్తున్న వైనం. త్రిపురాంతకం మండలంలో గొర్రెల కాపరుల దయనీయమైన దుస్థితి నెలకొంది. త్రిపురాంతకం మండలంలోని నాగార్జునసాగర్ ప్రధాన కాలువ పరిధిలో గల ఆయకట్టు మాగాని భూముల్లో వరి సాగు చేసి పంట కోసిన తర్వాత ఉన్న బీడు భూముల్లో గొర్రెలను మేపుకుంటూ ఆయ కట్టు పరిధిలోగల వాగు పరివాహ ప్రాంతాల్లో చెరువుల్లో కుంటల్లో సాగర్ నీరు నిల్వ ఉండటంతో పశువులకు గొర్రెలకు, మేకలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండటంతో అన్ని ప్రాంతాల వారు త్రిపురాంతకం మండలంలోకి పశువుల కాపరులు వచ్చి కొద్దిరోజులపాటు భూముల్లోనే నివాసం ఉంటుంటారు. ఈ క్రమంలోనే గొర్రెలు ఒక రాత్రికి గొర్రె పెంట కోసం భూమిలో ఒక రాత్రి ఉంటే వెయ్యి రూపాయలు కాపర్ లందరికీ భూమి యజమాని వెయ్యి రూపాయలతో పాటు భోజనం కూడా సమకూరుస్తారని గొర్రెల కాపరులు తెలిపారు. వీరంతా మెట్ట ప్రాంతమైన ఎర్రగొండపాలెం ప్రాంతానికి చెందిన కొందరు గణపవరం మేడిపి త్రిపురాంతకం తదితరు గ్రామాల్లో గొర్రెలను మేపుకుంటూ జీవనానికి ఇబ్బంది లేకుండా కుటుంబ పోషణ కోసం ఈ ప్రాంతంలోనే ఈ విధంగా గొర్రెల కాసుకుంటూ జీవనం సాగిస్తున్నారు మండుటెండలను కూడా లెక్కచేయకుండా పగలంతా తిరుగుతూ రాత్రులు వీడు భూముల్లో పెంట కోసం నిద్ర చేసేటప్పుడు క్రిమి కీటకాలు పాములు పురుగులు తేళ్లు ఉన్నప్పటికీ వాటినుండి సంరక్షించుకుంటూ ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతం వచ్చి ఒకవైపు పశువుల మేపుకుంటూ మరో వైపు కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది వీరి జీవనస్థితిగతులను ప్రభుత్వంతెలుసుకుని కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుండి సబ్సిడీపై రుణ సదుపాయం కల్పిస్తే గొర్రెల కాపరులకు వారి కుటుంబాలు అభివృద్ధి చెందినందుకు ఎంతో కొంత మేలు జరుగుతుంది అని గొర్రెల కాపరులు సూర్య విలేకరితో ఆవేదన వ్యక్తం చేశారు.

# దేవుని కొండ చర్చి ప్రారంభం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలో వెదుళ్ళ చెరువులో గ్రామంలో దేవుని కొండ వద్ద భారీ సంఖ్యలో గుడ్ ఫ్రైడే ఉద్దేశించి ఉపవాస ప్రార్థనలు భారీ సంఖ్యలో పాల్గొన్న దేవుని సేవకులు దాదాపు రెండు గంటల వరకు ప్రార్థనలు నిర్వహించారు. సంఘ కాపరి అయిన పాస్టర్ తగరం దావీదు మంచి శుక్రవారం ఉద్దేశించి క్రీస్తు పడ్డ శ్రమలను గురించి మనము ఆయన రక్తములో కడగబడి మారుమనస్సు పొందాలని ఎన్నో వాక్యపదేశాలు చేశారు. అనంతరం శిలువలో ఏసుక్రీస్తు వారు మాట్లాడిన 7 మాటలను ఒక్క మాటగా ఒకటి రెండు మాటలగా వేసుపోగు ఏసుదాస్ వివరించగా తగరం మోహన్ రెండో 3 మాటగా చాగలమరి యోహాను అలాగనే మిగతా నాలుగు మాటలు పాస్టర్ దావీదు అద్భుతంగా వివరించి చెప్పటం అలాగనే ప్రత్యేక ప్రార్థనలు తగరం యేసు ఏసుపోగు ఏసుదాసు, చాగలమర్రి ఎజ్రా, చాగలమర్రి ప్రదీప్, ప్రత్యేక గ్రూప్ సాంగ్ కాటిపోగు జార్జి సోలామతి, యవనస్తులు అద్భుతంగా పాటలు



ఉత్సాహంతోటి ఆ దేవుని మహిమ పరచుకుంటూ ఆయన పడిన శ్రమలను గుర్తెరిగి కన్నీటి ప్రార్థనలు



కొండపై దేవుని కొండపై మారుమోగటం ఎంతో ఘనంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## సోలార్ రూఫ్ టాప్‌తో విద్యుత్ బిల్లు తగ్గించుకోండి





కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సోలార్ రూఫ్ టాప్‌ను నిర్మించుకోండి విద్యుత్ బిల్లును తగ్గించుకోండి అని శుక్రవారం రెడ్డిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సూర్య ఘర్ యోజన అవగాహన కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ అధ్యక్షత వహించారు. అనంతరం ఏఈ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ద్వారా విద్యుత్ వినియోగదారులకు పీఎం సూర్యగర్ ద్వారా ఒక కిలో వాట్, రెండు కిలో వాట్ మరియు మూడు కిలో వాట్ యూనిట్ లను వినియోగదారుల ఇష్టం మేరకు, వారికున్న అర్హత మేరకు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని వినియోగించుకొని విద్యుత్ బిల్లులను తగ్గించుకుంటూ, కరెంటును కూడా ఆదా చేయవచ్చని వారు తెలియజేశారు. అనంతరం గ్రామంలో పీఎం సూర్య ఘర్ యోజన కరపత్రికలను ప్రజలకు అందజేసి అవగాహన పరచడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరాజు, గ్రామ ప్రజలు, వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాదితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: జమిలి ఎన్నికలు ప్రభావము ఏమో తెలియదు గానీ బాపట్ల నియోజకవర్గంలో వైయస్సార్సీపి సమన్వయకర్త నియోజక వర్గంలోని ప్రజలకు నెలకు ఒకసారి అందుబాటులో ఉంటున్నారు. విదేశీ పర్యటన ముగించుకొని మొదటి పి ఎస్ సి కమిటీ మీటింగ్ కు హాజరై నేరుగా నియోజకవర్గంలోకి వచ్చారు. అభిమానులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం శ్రీ క్షీర బావనారాయణ స్వామి రథ నిర్మానం పనులు పరిశీలించారు. రాజకీయాల్లోకి ప్రవేశించిన మొదట్లో అడిగిందే తడువుగా ప్రజలకు దానధర్మాలు చేశారు అధికారంలోకి వచ్చినాక ఆదుకున్న సందర్భాలు తక్కువ. మరలా ఎమ్మెల్యేగా ఓడిపోయినాక ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొకసారి ప్రజలకు కనపడుతున్నారు. జమిలి ఎన్నికలు ఆసన్నమవుతున్నాయి అన్న కోణంలో నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ వన్స్ మోర్ కోన అనిపించుకుంటూ ప్రజల్లోకి ఆనినాదాన్ని చేరువు చేసేలా శనివారం మండలంలోని మురుకుండుపాడు గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు పూర్తిగా దహనమైన సంఘటన ప్రదేశానికి వెళ్లి బాధితులు బెజ్జం శాంతి బాబు కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం మూలపాలెం గ్రామంలో నాలుగు రోజుల కిందట అకాల వర్షం కారణంగా పిడుగు పడి రెండు ఎకరాల వరికుప్ప దగ్ధమైన సంఘటన స్థలానికి వెళ్లి బాధితుడు రేగుల గడ్డ వినయ్ కుమార్ కు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధన



దర్శి, మేజర్‌న్యూస్: సీయోను ప్రార్ధన మందిరంలో ఏసుక్రీస్తు శిలువ వేయబడిన రోజును జ్ఞాపకం చేసుకొని గుడ్ ఫ్రైడే ఆరాధన ను మందిర సంఘ సభ్యులు దేవునికి మహిమ కరముగా జరుపుకున్నారు. ఈ ప్రార్థనలో ఏసుప్రభువు లోకానికి చేసిన త్యాగమును ఆయన ప్రేమను మరువలేమని దేవుని సేవకులు పాస్టర్ గొంగటి జాన్ బోధించారు. ప్రతి ఒక్కరు కూడా అలాంటి ప్రేమ ఐక్యత సహనం ఓర్పు కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కూడికలో సంఘ పెద్దలు సంఘ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రార్థనకు వచ్చిన వారికి శీతల పానీయాలను అందచేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అక్రమ రవాణా నేర నియంత్రణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో స్వయంగా ఎస్పీ పాల్గొని సరైన పత్రాలు లేని వాహనదారులకు దడ పుట్టిస్తున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి 9:00 నుండి 11 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చెయ్యడం జరిగింది. చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, బస్టాండ్ సెంటర్, పేరాల గేటు వద్ద, ఈపురు పాలెంలో, బాపట్ల పట్టణంలోని చీలి రోడ్లో జరిగిన వాహన తనిఖీలలో ఎస్పీ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో అడిష నల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీ లు, ఏఆర్ డి.ఎస్.పి, ట్రైనీ డిఎస్పీలతో కలిసి జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలను ఎంచుకొని జిల్లాలోని 31 ప్రదేశాలలో, 3799 వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. వీటిలో సరైన ధ్రువపత్రాలు లేని 136 అనుమానిత వాహనాలను సీజ్ చేసినారు. 268 వాహనాలకు చలానాలు విధించారు, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వారిని సంబంధిత కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు ప్రవేశించకుండా నిరోధించటానికి, , నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పొందించడానికి, అక్రమ రవాణాను కట్టడి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు, కారులలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఉంటామని తెలిపారు. జిల్లాలో నేరాలను నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పి కోరారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ...

బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు వైయస్సార్సీపి ప్రభుత్వంలో ఆగిపోయిన శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయ రథం నిర్మాణం పూర్తి చేసి ఉత్సవాలనాటికి అందుబాటులోకి తెస్తానని నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చారు. భావ దేవుని ఆశీస్సులతో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులుగా అఖండ విజయం చేకూరి నరేంద్ర వర్మ గెలిచారు. నాటినుండి నిరంతర సమీక్షతో రథం నిర్మాణం పూర్తి చేసి దేవాలయానికి తరలించారు. రథం గోపురం పనులు గుడి ముందర పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్మాణ పనులు ఎమ్మెల్యే పరిశీలిం చారు. 1432వ నవాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాలు 4.05.2025 నుండి 19.05.2025 వరకు జరుగునున్నాయి. 12.05.2025 శ్రీ స్వామివారి రథోత్సవ కార్యక్రమానికి సిద్ధం చేయాలని ఎండోస్మెంట్ అధికారి వెంకటేశ్వర్లుకు ఆదేశాలు జారీ చేశారు ఎమ్మెల్యే వేగేశన. ఈ బ్రహ్మోత్స వాల్లో స్వామివారి కల్యాణోత్సవం, గరుడోత్సవం, నరసింహ జయంతి జరుగుతాయని నియోజకవర్గ ప్రజలు అందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు.

## నేడు ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు మండల పరిధిలో శాసనసభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పలు ప్రారంభోత్సవాల కార్యక్ర మాలలో పాల్గొననున్నట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం గం 4.30 లకు బాపట్ల జిల్లా. ఐసీడియస్, అమర్తలూరు(వేమూరు నియోజ కవర్గం స్థాయి)పోషణ పక్వాడ్ 7 వ పౌష్టికాహార పక్షోత్సవం లో భాగంగా వేమూరు మండలం ఎంపీడీఓ కార్యాలయం లోని సమావేశహాలు నందు జరుగుతుందన్నారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొంటారన్నారు. సాయంత్రం గం 5.30 లకు వేమూరు మండలం ఎంపీడీఓ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వ సౌజన్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రార ంభం చేయనున్నారని తెలిపారు. సాయంత్రం గం6లకు పోతు మర్రు నుండి జంపని రోడ్డు విద్యుద్దీ కరణ పనుల కార్యక్ర మంలో పాల్గొని ఆనంద బాబు చేతుల మీదుగా ప్రారంభో త్సవం చేయనున్నట్లు తెలిపారు. కావున వేమూరు మండలం పరిధిలోని కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొనవలసినదిగా కార్యాలయ సిబ్బంది కోరారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని కంభం సెంటర్లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి సహకారంతో హాస్పిటల్ వద్ద ఆల్ అలీ అమానత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ డ్రింకింగ్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ





పెద్దారవీడు, మేజర్‌న్యూస్: సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం పెద్దారవీడు పోలీస్ స్టేషన్ని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పరిశీలించారు. ఈ పర్యనల్ లో భాగంగా పలు రికార్డులను, పెండింగ్లో ఉన్న కేసులను వాటి వివరాలను సిఐ ప్రభాకర్, ఎస్ఐ అనిల్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతలతో, మర్యాదగా మెలగాలని వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు.

## కావూరిపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌కు సిద్ధం: హరిబాబు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం తెదేపా మండల అధ్యక్షుడు కావూరు శ్రీనివాసరెడ్డి గురు వారం తెదేపా కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించి బుధవారం కోన రఘుపతి బాపట్ల నియోజ కవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజును ఉద్దేశించి మాట్లాడిన తీరును ఖండిం చారు. దానికి బదులుగా వైఎస్సార్ సీపీ ఎంపీపీ హరిబాబు శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించి కావూరి శ్రీనివాసరెడ్డి పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ పెట్టేందుకు వెనకాడబోమని హెచ్చరిం చారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడు తూ కావూరి శ్రీనివాసరెడ్డి నోరు అదుపు చేసుకో గిరిజనులను అవమానిస్తే ఊరుకునేది లేదన్నారు. జరిగిన విషయాలను వక్రీకరణ చేసి గిరిజనులను అవమానిస్తే చూస్తూ ఊరుకో మన్నారు. స్థాయిని మరచి మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. మాజీ ఉప సభాపతి కోన రఘుపతి హయాం జరిగిన అభివృద్ధి గతం లో ఎన్నడూ జరగలేదన్నారు. పేదల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ ఆగిపోతే దాని గురించి ఆలోచన లేకుండా అన్ని వక్రీక రించి మాట్లాడటం. రెడ్డి, గిరిజనులకు మధ్య గొడవలు సృష్టించాలనీ చూస్తే ఊరుకో మని అన్నారు. ఇదే విధమైన ప్రేలాపనలు కొనసాగితే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ అధ్య క్షుడు కాగిత సుదర్ బాబు, పాండురం గాపురం వైయస్సార్సీపి నాయకుడు నక్క వీరారెడ్డి, నాయుడు జాలి రెడ్డి, పాలపర్తి గోపికృష్ణ, సమ్మెట వెంకటేశ్వర రెడ్డి, గువిని మణిరెడ్డి, తన్నీరు అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## కుంభాభిషేకం విజయవంతానికి పరస్పరం సహకారం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజ నేయస్వామి ఆలయ రాతి ముఖమండపం పునఃప్రా రంభం, కుంభాభిషేకం విజయవంతం చేసేందుకు పరస్పరం సహకరించాలని ఆలయ సహాయకమిషనర్ తిమ్మానాయుడు అన్నారు. శింగరకొండ చరిత్రలో మనుపెన్నడూ లేనివిధంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని వేదపండితులు వంగల హరిశంకరావధాని వెల్లడించారు. ఆహ్వాన పత్రికలు, ప్రచారం, కుంభాభిషేకం నిర్వహణ, దాతల సత్కారం వంటి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, ఉపప్రధా నార్చకులు ఎస్ఎస్ఆర్. ఆచార్యులు, కోట గిరిధర్ కిషోర్, అన్నవరపు మారుతి వెంకట సత్యనారాయణమూర్తి, రామకృష్ణ, చదలవాడ చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పశు బలప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్.వి.కె.పి కాలేజీ ప్రాంగణం నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవం సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి పశు బల ప్రదర్శన కార్యక్ర మానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, కందుల రామిరెడ్డి, బిజెపి నియోజ కవర్గం ఇన్చార్జి పివి కృష్ణారావులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణానది పరీవాహక ప్రాంత పెనుమూడి సమీపంలో మృతి చెందిన భట్టిప్రోలు మండలం వేమవరం కు చెందిన ఇరువురు ఇండ్లకు ఎమ్మెల్యే ఆనందబాబు వెళ్లి శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. భట్టిప్రోలు మండలం వేమ వరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గురువారం పెనుమూడి వద్ద కృష్ణా నదిలో దిగి మృతి చెందారు. 30 మంది బాప్తీసం తీసుకునేందుకు కృష్ణా నది వద్దకు వెళ్లారు. ఐదుగురు యువకులు లోతుకు వెళ్లి స్నానాలు చేస్తుండగా కొట్టుకుపోయారు. వీరిలో ముగ్గురిని స్థానికులు రక్షించారు. భట్టిప్రోలు మండలం వేమవరం గ్రామానికి చెందిన ఇద్దరు పెనుమాల దేవదాసు(19),టి గౌతమ్(18) అనే యువకులు మృతి చెందారు. రాష్ట్ర మాజీమంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు శుక్రవారం భట్టిప్రోలు మండలం వేమవరం గ్రామానికి వచ్చి వారి పార్థివ దేహాలకు నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వీరి వెంట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరి నిలయానికి మేల్ చాట్ వస్త్రాల సమర్పణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవారం ఒంగోలుకు చెందిన ఊసా ప్రవీణ్ కుమార్ శ్రావణి దంపతులు మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు ప్రవీణ్ కుమార్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రవీణ్ కుమార్ దంపతులను శ్రీగిరి దేవస్థానం

## శ్రీగిరి గోక్షేత్రంలో వయోవృద్ధుల కోసం లిఫ్ట్ ఏర్పాటు

ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారితోపాటు శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ అభినందించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ శనివారం శ్రీవారికి వసంతోత్సవం నిర్వహిస్తున్నట్లు చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. ఉదయం శ్రీవారికి సహస్ర నామార్చన విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం శ్రీవారికి వసంతోత్సవం ఊంజల సేవతో పాటు ప్రముఖ గాయకులు దివంగత గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ స్మృత్యర్థం నివాళి కార్యక్రమం నిర్వహిస్తారు. బొల్లాపల్లి వెంకట ఫణిదీప్తి బృందం అన్నమయ్య సంకీర్తనల ఆలాపనతో బాలకృష్ణ ప్రసాద్ కు నివాళి ఘటిస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

# అమృత్ సరోవర్ పనులను ఎంపిడివో పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాటిచెర్ల గ్రామపంచాయతీలో ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న అమృత్ సరోవర్ పనులను శుక్రవారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఏపీఓ మహాలక్ష్మిలు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు వేసవిలో ప్రత్యేకమైన వేతనాన్ని ఇవ్వడం జరుగుతుందని, అది అమలు జరగాలంటే ఎంత మేర పని చేసుకుంటే ఎంత కూలి మనకు గిట్టుబాటు అవుతుందో వారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా ఉపయోగకరమైన పనులను చేసుకుంటూ, గిట్టుబాటు కూలీని పొందేలా సమయాన్ని కొలతలను సక్రమంగా పాటించి ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు కూలిని పొందాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ అవగాహన లేని కూలీలకు అమృత్ సరోవర్ పనుల పైన, వేసవిలో ప్రభుత్వం కల్పించే వేతనాలపైన కూలీలకు సక్రమంగా అవగాహన పరచాలని, అలాగే పనిలో పాల్గొన్న కూలీలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూసుకొని మస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు.

## ప్రభుత్వ బధిరుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపల్ టి.వెంకటేశ్వర్లు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2025-26 సంవత్సరానికి సంబంధించి ఒంగోలులోని భాగ్య నగర్ 4వ లైన్, 11వ అడ్డరోడ్డులోని ప్రభుత్వ బధిరుల (చెవిటి మూగ) ఆశ్రమ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ టి. వెంకటేశ్వర్లు తెలియజేశారు. బాల, బాలికల ప్రవేశం కొరకు, వినికిడి లోపము ఉన్నట్లు సదరం సర్టిఫికేటు, పాఠశాల బదిలీ సర్టిఫికేటుతో బాటు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు పాస్ పుస్తకము మొదటి పేజీ జిరాక్సు కాపీతో పాఠశాలను సంప్రదించవల్సిందిగా కోరారు. 1వ తరగతి నుండి 10వ తరగతివరకు అడ్మిషన్లు జరుగుచున్నవి, బాల, బాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి గలదు. ఆంధ్రప్రదేశాష్ట్రంలోని అన్ని జిల్లాలవారు పాఠశాలలో చేరుటకు అర్హులు. 1వ తరగతిలో చేరుటకు 6 నుండి 8 సం. వయస్సు ఉండాలి. బదిలీ సర్టిఫికేటు (టి.సి)పై అన్ని తరగతులలో ప్రవేశం కలదు. విద్య, హాస్టలు, భోజనవసతితోపాటు ప్రభుత్వముకల్పించే రకాల సదుపాయాలు ఉచితంగా కల్పించబడును. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విధ్యాభోధన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చదువు నేర్పించబడునని తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని బధిర విద్యార్థులు వెంటనే సద్వినియోగం చేసుకోల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు ఈ ఫోన్ నంబర్లను 9000872305, 9441943071 సంప్రదించవల్సిందిగా కోరారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే ప్రార్ధనలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని క్రైస్తవ చర్చులలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముండ్ల మూరు, పసుపుగల్లు, ఉల్లగల్లు, పులిపాడు, వేంపాడు, రమణారెడ్డివారిపాలెం, వేముల, ఈదర, బసవాపురం, మారెళ్ళ, ఈదర, శంకరాపురం, ఉమామహేశ్వరపురం, పోలవరం గ్రామాల్లోని ప్రార్ధన మందిరాలలో ఏసుక్రీస్తు శిలువ వేయబడిన రోజును జ్ఞాపకం చేసుకొని గుడ్ ఫ్రైడే ఆరాధన మందిర సంఘ సభ్యులు అందరూ కలిసి దేవునికి మహిమకరంగా జరుపుకున్నారు. ఈ ప్రార్థనలో దేవుని సేవకులు తాతపూడి ఏసుదాస్, పాస్టర్ తాతపూడి తెలయ్య, పాస్టర్ జాన్ ఏసుప్రభు వారు లోకానికి చేసిన త్యాగమును ఆయన ప్రేమను మరువలేమని దేవుని సేవకులు పాస్టర్ జాన్, తాతపూడి ఏసుదాసు, బోధించారు. ప్రతి ఒక్కరు కూడా అలాంటి ప్రేమ ఐక్యత సహనం ఓర్పు కలిగి ఉండాలని క్రైస్తవ సోదరులు, మహిళలకు తెలియజేశారు. ఈ కూడికలో సంఘ పెద్దలు సంఘ సభ్యులు పాల్గొన్నారు. ముండ్లమూరు చర్చిలో తాతపూడి ఏసుదాసు సుమారు 150 మంది క్రైస్తవ సోదరులు, మహిళలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చులను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడులోని కోటిరెడ్డి కుంటలో నివాసం ఉంటున్న గిరిజన పిల్లలకు హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు కుమార్తె శ్రీతేజస్విని పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు వెళ్లే చిన్నారులకు శుక్రవారం బ్యాగులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ ఈ కాలనీలో చిన్నారులు సుమారు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న పాఠశాలకు నడిచి వెళ్లి చదువుతున్నారని, రానున్న విద్యా సంవత్సరంలో వీరికి అవసరమైన స్కూల్ బ్యాగులు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులకు అందించే విద్యా సామాగ్రి, బహుమతులు వారికి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తూ చదువు పట్ల ఆసక్తి కలిగించుటకు తోడ్పాటు ఇస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ తమీన్ అన్సారియా వారి పర్యవేక్షణలో బాలల విద్యాభివృద్ధికై బాలకార్మికుల నిర్మూలన, ఒప్పంద కార్మికుల బంధ విముక్తి,బంగారు బాల్యం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తమ వంతుగా బాలల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుని వరలక్ష్మి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

### సిపిఎం పార్టీ మండల నాయకులు రాయల మాలకొండయ్య

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వక్ఫ్‌సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని ఈ చట్టం రాజ్యాంగంపై, మైనారిటీల హక్కులపై దాడి చేస్తుందని, దేశ లౌకిక కూర్పును దెబ్బతీస్తూ మతపరంగా చీలికలను పెంచుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వము మరియు బిజెపికి మద్దతిస్తున్న ప్రభుత్వాలు పునర్ ఆలోచించాలని, శుక్రవారం వెలిగండ్ల బస్టాండ్ సెంటర్ మరియు వెలిగండ్ల మండల పరిధిలో వివిధ గ్రామాలలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు వివిధ అంశాల మీద ముద్రించిన ప్రజాశక్తి ప్రత్యేక సంచిక కాపీలనుపంపిణీ చేస్తున్న సందర్భంగా వారు మాట్లాడుతూముస్లిం మైనార్టీలకు మద్దతుగా ప్రజలు పెద్ద ఎత్తున సట్టా సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. పార్లమెంట్‌కి మంచి పనులు చేస్తారని ఓటు వేసి పంపిస్తే, ప్రజలకు వ్యతిరేకమైన అంశాల మీద పార్లమెంట్లో మెజార్టీ ఉందని బిల్లులుపాస్ చేసుకుంటుపోతేఓటు వేసిన ప్రజలు ఏమైపోవాలి. అందుకనేప్రజల అభిప్రాయం ప్రకారం ఆస్తులను కాపాడాల్సిన బాధ్యతఎంతైనా ఉందనివారన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ను సన్మానించిన కరిముల్లా బేగ్



పొదిలి, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ను శుక్రవారం సాయంత్రం హబీబుల్లా సేవా సంస్థ ఛైర్మన్ కరీముల్లా బేగ్ కలిసి అభినందించారు. పూలమాల దృశ్యాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఏఎంసీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ప్రభుత్వ న్యాయవాది షేక్ షబ్బీర్, హబీబుల్లా సేవా సంస్థ ప్రతినిధులు రబ్బానీ మౌలానా, గౌస్ మొహిద్దిన్, ఎం.మదార్‌వలి ఉన్నారు.

## ఏఎంసి ఛైర్మన్‌గా నియమితులైన ఇమాంసాకు శుభాకాంక్షలు తెలిపిన కొండయ్య



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపిటిసి డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ను శుక్రవారం స్థానిక విశ్వనాథపురంలోని ఇమాంస క్లినిక్‌లో పదవ వార్డు ఇన్చార్జి కొండయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఇమామ్ సాహెబ్‌కు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీటి తొట్లు పనులు ప్రారంభం



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాటిచెర్ల గ్రామపంచాయతీ హసనాపురం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన నీటితొట్ల పనులను మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఏపీఓ మహాలక్ష్మిల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు వారికి చెందిన పశువులకు మేలుకరంగా ఉండటానికి వారికి సంబంధించిన పొలాలలో నీటితొట్లను నిర్మించుకునే దానికి అవకాశం కల్పించడం వలన దీనిని సద్వినియోగం చేసుకొని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# భక్తిశ్రద్ధలతో శుభ శుక్రవారం ప్రార్థనలు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని క్రైస్తవ సోదరులంతా క్రీస్తు సిలువ చెంతన మరణించిన దినమైన శుభ శుక్రవారంను శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపానిపల్లె ఎస్పీజీ చర్చిలో రెవ బైబ్ల రమేష్, రెవ బిజెపి జయానందం, బొడ్డువాని పల్లెలో రెవ సతీష్, కొమరోలు ఆర్‌సిఎం చర్చ్‌లో ఫాదర్‌లు జోసెఫ్, మండలంలోని ఆయా చర్చిలలో దైవ సేవకులు చర్చి పెద్దలు వాక్యోపదేశం చేయడం జరిగింది. మార్చి నెలలో భస్మ బుధవారంతో ప్రారంభమైన ఉపవాస దీక్ష శుక్రవారం శుభ శుక్రవారపు ప్రార్థనలతో ముగియడం జరిగింది. ఈ సందర్భంగా వాక్యోప



దేశం చేస్తూ త్రియేక దేవుని స్వరూపమైన ప్రభువైన యేసుక్రీస్తు సర్వలోక మానవాళికి రక్షణార్థమై ఇహలోకంలో మానవునిగా జన్మించి మనందరి పాపాల నిమిత్తము తన రక్తాన్ని చిందించి సిలువపై బలియాగం అయ్యాడని తెలియజేశారు. సిలువ చెంతకు వెళుతూ ఏసుక్రీస్తు నడయాడిన 14 మజిలీలను గుర్తు చేసుకుంటూ అక్కడ ఆయన చేసినా సందేశాన్ని వాక్యోపదేశం రూపంలో భక్తులకు భక్తులకు తెలియజేస్తూ సిలువ మార్గం నిర్వహించారు. అనంతరం చల్లటి పానీయాలను తీసుకొని ఉపవాస దీక్షను ముగించుకొని, అల్పాహారంతో రోజంతా క్రైస్తవ సోదరులు అంతా ఆలయాల వద్దనే గడిపి భక్తిశ్రద్ధలతో శుభ శుక్రవారపు ప్రార్థనల జరుపుకోవడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల వ్యాప్తంగా క్రైస్తవులు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ఉదయ 10.30 గంటలనుండి మధ్యాహ్నం 3గంటల వరకు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలలోని ఆయా సంఘ కాపరులు, పాస్టర్లు, సువర్తికులు సిలువ పై ఏసు పలికిన ఏడు మాటలను వివరించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ కాపరులు మాట్లాడుతూ సర్వ మానవాళి పాపముల కొరకు యేసు క్రీస్తు సిలువలో తన ప్రాణమును అర్పించాడని, ఆయన చేసిన ప్రాణ త్యాగం వలననే ప్రతి ఒక్కరికి పరలోక రాజ్యం ప్రాప్తిస్తుందని, ప్రతి ఒక్కరు ఆయన మార్గంలో నడలని ప్రభోధించారు. ఆర్‌సిఎం చర్చి ఫాదర్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ నుండి ఆర్ సీఎం చర్చి వరకు కొందరు భక్తులు సిలువను మోస్తూ యేసు పలికిన ఏడు మాటలను ప్రజలకు వివరిస్తూ యాత్రను నిర్వహించారు. తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ నాని జాన్ ఆధ్వర్యంలో లూథరన్ చర్చిలో పాస్టర్ రవికిరణ్, హెబ్రోన్ చర్చిలో పాస్టర్ జాన్ డగ్లస్, హెవెలీ ఫెయిత్ చర్చిలో పాస్టర్ జాన్ పాల్, బిలివర్స్ చర్చిలో పాస్టర్ శ్యాముల్, ఎల్ఇఎఫ్ చర్చిలో దైవ సేవకులు కె.ఆర్.ప్రసాద రావు తదితర చర్చిలలో ఆయా సంఘ కాపరుల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ఆరాధనాలను నిర్వహించారు.

## జీసస్ హీలింగ్ టెంపుల్‌లో గుడ్ ఫ్రైడే ఆరాధన




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో జీసస్ హీలింగ్ మినిస్ట్రీస్‌లో గుడ్ ఫ్రైడే ఆరాధన దేవుడు అద్భుతంగా జరిగించాడు. జీసస్ హీలింగ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ ఏసన్న మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువలో మరణం ప్రతి మనిషికి విడుదల వచ్చిందని తెలియజేయడం జరిగింది. సంఘంలో ప్రతి ఒక్కరూ 3 గంటల వరకు ఉపవాసం ఉండి ప్రార్థించారు. ఉపవాస ప్రార్థన వల్ల ప్రతి బంధకాలు ప్రతి శాపము నుంచి విడిపించబడతారని సిస్టర్ హెప్సిబా తెలియజేశారు. ఉపవాసం ఉన్న వారందరికీ నిమ్మరసం ఇవ్వడం జరిగింది. ఈ ఆరాధనలో బ్రదర్ వై. యోబు, బ్రదర్ నగేష్, మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో విశ్వాసులు యవనస్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే పండుగ జరుపుకున్నారు.

## గోవుల అక్రమ రవాణా అరికట్టాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణా అరికట్టాలని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిరోజూ రాష్ట్రంలో అనేకచోట్ల గోవులు అక్రమ రవాణా చేస్తూ పట్టుబడుతున్నాయన్నారు. బలమైన కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మిన్నకుండి వదిలివేయడం వెనక భారీస్థాయిలో అవినీతి జరుగుతోందని ఉదయ శంకర్ అన్నారు. గోవుల అక్రమ రవాణా వెనక మాఫియా హస్తం ఉందన్నారు. గోవుల అక్రమ రవాణా, వధించడం హిందూత్వం పై దాడిగా భావిస్తున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా, అక్రమ వధ నిరోధానికి కఠినమైన చట్టాలు చేయాలన్నారు. గోవుల అక్రమ రవాణాపై బిజెపి రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, గోవులను కాపాడాలని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ కోరారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం లోని పలు గ్రామాలలో గుడ్ ఫ్రైడ్ డే వేడుకలు క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పేరలి మల్లెలవారిపాలెం లో గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు శిలువ దృశ్యం ప్రదర్శించారు. గ్రామస్తులు అందరూ ఎంతో ఆసక్తిగా ఆ సిలువ ఘట్టాన్ని వీక్షించారు.పలు ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## మే డే ఘనంగా నిర్వహించాలి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మే 1న మేడే కార్యక్రమాన్ని ప్రతి గ్రామములో కార్మికుల దినోత్సవంగా ఒక పండుగలాగా జరుపుకోవాలని మండల సిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల సిఐటియు కమిటీ సమావేశం మల్లెల రాణి అధ్యక్షతన వెలిగండ్ల ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్‌లుగా మార్చాలని, దాని జీవో కాపీ విడుదల చేయాలని, ఈ నెల 21న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, పనిగంటలు తగ్గించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలని మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఎస్.మరియమ్మ, ఆశా వర్కర్ నాయకురాలు హేమేలమ్మ, ఈవో ఏ మండల యూనియన్ అధ్యక్షులు అలేఖ్య, కోలా సునీత, మధ్యాహ్న భోజన కార్మికులు నాగమ్మ, పాఠశాల ఆయా మరియమ్మ, బిల్డింగ్ వర్కర్ ఆదినారాయణ రెడ్డి, సిఐటియు నాయకులు పగడాల చక్రిరావు, రసూల్, మహిళ ఐద్వా నాయకురాలు మీరాబి, ఆటో వర్కర్ రమేష్, కోలా నరేష్, జెపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కదంతొక్కిన ప్రజలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: లౌకిక, రాజ్యాంగ, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా శుక్రవారం ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు మార్కాపురం వక్ఫ్ పరిరక్షణ సమితి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జామియా మసీదు నుండి గోడ గడియారం, దోర్నాల బస్టాండ్, కంభం సెంటర్ మీదుగా ఆర్డీఓ ఆఫీసు వరకు భారీ శాంతి ర్యాలీకి మార్కాపురం డివిజన్ నలుమూలల నుండి విచ్చేసిన కుల మతాలకు, పార్టీలకు అతీతంగా లౌకిక వాదులు, ప్రజా సంఘాలు సీపీఎం, సీపీఐ, ప్రజాస్వామ్య వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, క్రిస్టియన్ సోదరులు, ముస్లింలు వేల సంఖ్య లో పాల్గొన్నారు. లౌకిక,ప్రజాస్వామ్య, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్‌డీఏ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన చట్టాన్ని సంఖ్యాబలంతో ఆమోదించడం సిగ్గుచేటని నిన్న సుప్రీం కోర్టు తాత్కాలిక తీర్పుతో ఈ చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకమని రుజువైందన్నారు. వక్ఫ్ సవరణ చట్టం వెనక్కి తీసుకునే వరకు నిరసనలు కొనసాగిస్తామని మార్కాపురం వక్ఫ్ పరిరక్షణ సమితి జేఏసీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ముఫ్తీ అబ్దుల్ రహమాన్, కో కన్వీనర్లు కరిముల్లా, యమ్‌పిజె జిల్లా నాయకులు రసూల్, హఫీజ్ అయూబ్ ఖాన్, ఐవైయమ్ రాష్ట్ర నాయకుడు ఇస్మాయిల్, ముతవల్లీల అధ్యక్షులు సఫ్దార్ అలీ బేగ్, సిపిఐ నాయకులు అందె నాసరయ్య, సిపిఎం నాయకులు సోమయ్య, రఫీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల బాబు, మసీదుల ముత వల్లీలు, ఇమామ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎలక్ట్రిషియన్ మృతి

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుదాఘాతానికి గురై ప్రైవేటు ఎలక్ట్రిషియన్ మృతిచెందాడు. ఈ సంఘటన మండలం లోని చిన్నకొత్తపల్లి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై రవితేజ అందించిన సమాచారం మేరకు గ్రామంలో ప్రైవేటు ఎలక్ట్రిషియన్ గా, పంచాయతీలో వీధిలైట్లు రిపేరు వంటి పనులు చేస్తున్న పులి నెహేమియా(42) గ్రామంలోని రైస్ మిల్ వద్ద విద్యుత్తు సరఫరా అంతరాయం కలగడంతో సరి చేసేందుకు నిచ్చెన సహాయంతో పైకి ఎక్కాడు. ఇంతలో విద్యుత్తు సరఫరా కావటంతో పైనుంచి కిందపడ్డాడు. స్థానికులు ఆయన్ను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా సాధునగర్ ఉపకేంద్రం వద్ద సరఫరా నిలిపినట్లు తెలుసుకున్న ప్రైవేటు ఎలక్ట్రిషియన్ నెహేమియా స్తంభం పైకెక్కి ఇండక్షన్ వలన పై నుంచి కిందపడి మరణించినట్లు విద్యుత్తు డీఈ దామోదరం తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరులో శుక్రవారం రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీమంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు ప్రారంభించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల గుడ్ ఫ్రైడే సందర్భంగా చీరాల పరిసర ప్రాంతాల లోని ప్రార్థన మందిరాలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక మరియమ్మపేట లోని పునీత ఆంథోనీ వారి దేవాలయం నుండి చీరాల పట్టణం వరకు క్రైస్తవులు ఏసుక్రీస్తు శిలువ యాత్రను చేపట్టి ప్రార్థన గీతాలను ఆలపించారు. సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ప్రభువైన ఏసు క్రీస్తు శిలువపై ప్రాణాలర్పించారని అందరూ ప్రేమ దయ జాలి కరుణ కలిగి ఉండి క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని పాస్టర్లు తెలిపారు. 108 ఏళ్ల చరిత్ర కలిగిన సెయింట్ మార్క్ లూథరన్ చర్చిలో గుడ్ ఫ్రైడ్ ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ పిల్లి దేవదాస్, నాని, పిసిసి చైర్మన్ అశోక్ కుమార్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌సిఎం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో గల ఆర్‌సిఎం చర్చి నందు గుడ్ ఫ్రైడే వేడుకలు ఆ చర్చి ఫాదర్ ఎర్రం జాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కతోలిక క్రైస్తవులు రాయవరం బ్రిడ్జి నుండి క్రీస్తు మరణాన్ని తెలిపే పరిశుద్ధ సిలువ మార్గాన్ని జరుపుకుంటూ చర్చిలోకి ప్రవేశించారు. ఫాదర్ జాన్ సందేశం ఇస్తూ మానవాళిని సైతాను శోధన నుండి రక్షించడానికి తనను తాను సిలువపై బలిగా అర్పించుకున్నారన్నారు. అనంతరం క్రైస్తవ భక్తులంతా సిలువ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంగీతంతో ఆలపించిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కన్య స్త్రీలు పీటర్ ఫెలో, అఖిల, శిరీష, చర్చి పెద్దలు, కతోలిక క్రైస్తవులు భారీ సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు అయ్యారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే ప్రార్ధనలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం జరిగిన గుడ్ ఫ్రైడే పర్వదిన వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులకు అత్యంత ప్రాముఖ్య పర్వదినాలలో ఒకటైన గుడ్ ఫ్రైడే ప్రత్యేక వాక్య కూడికలను మండలంలోని అన్ని ప్రార్ధన మందిరాలలో సంఘ కాపరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరులు ఏసుప్రభు వారు సిలువలో పలికిన ఏడు మాటలు గురించి సంఘస్తులకు బోధించారు. ఈ సందర్భంగా సంఘస్తులు ఆలపించిన సిలువగీ



తములు సంఘస్తులను ఎంతగానో ఆకర్షించినవి. మండలంలోని పసు కుదురు గ్రామంలో బ్రదర్ కేసి కోటేశ్వరరావు, అనంతవరంలోని ఇమ్మానియేల్ ప్రార్ధన మందిరంలో దైవ సేవకులు కసుకుర్తి ఆదిమూర్తి, బెరాకా ప్రార్థన మందిరంలో దైవ సేవకులు వి.జయ కుమార్, న్యూ లైఫ్ ప్రార్ధన మందిరంలో దైవ సేవకులు, రెవరెండ్ సుదర్శన్ బాబు, బేతేలు ప్రార్ధన మందిరంలో సుధీర్ బాబు, మండలంలోని అన్ని ప్రార్ధన మందిరంలో దైవ సేవకులు గుడ్ ఫ్రైడే ప్రత్యేక వాక్య కూడికలను ఘనంగా నిర్వహించారు.

## జరుగుమల్లిలో గుడ్‌ఫ్రైడే ప్రార్ధనలు



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న క్రైస్తవ సోదరులకు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా క్రైస్తవ సోదరులు జరుపుకున్నారు. శుక్రవారం యేసుక్రీస్తు మరణించి రోజును గుడ్‌ఫ్రైడే గుర్తించడం జరిగిందని మన్నించు రోజే పాప క్షమాపణ కోరిన వ్యక్తి యేసు ప్రభువు అని పాస్టర్లు క్రైస్తవ సోదరులకు సిలువ ఏడు అంశాలపై ప్రార్ధన మందిరంలో వచ్చిన భక్తులకు వివరించారు. అంతేకాక ఏసుప్రభు సంకీర్తనలు వినిపించారు. ప్రార్ధన మందిరంలో క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో చేరుకొని గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు జరుపుకున్నారు.

## సి.ఎస్.పురంలో గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు ప్రభువు శిలువ అయినరోజు అదేవిధంగా ఈస్టర్ ఆదివారంకు ముందు వచ్చేశుక్రవారం సందర్భంగా గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన సి.ఎస్. పురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిల పరిసర ప్రాంతాల్లో క్రైస్తవ మతపెద్దలు, మత భోధకులు, క్రైస్తవ సోదరులు పిల్లలు పెద్దలతో సందడి నెలకొన్నది. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు.

## రోమన్ క్యాథలిక్ మిషన్ సిలువ మార్గధ్యానం

వేటపాలెం, మేజర్‌న్యూస్:పట్టణంలో సర్వమానవాళి పాప పరిహారమునకై యేసు క్రీస్తు ప్రభువు సిలువను మోసి, తన రక్తం చిందించి, సిలువపై మరణమొంది తిరిగి మూడవ రోజు లేచిన యేసుక్రీస్తు బోధించిన మార్గమే సర్వమానవాళ్ళికి మోక్ష మార్గమని ఆర్.సి.ఎం చర్చి విచారణ గురువు టీ.కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రోమన్ క్యాతోలిక్ మిషన్ గురువు టీ.కరుణాకర్, జె.యం.జె సిస్టర్స్ ప్రకాశమ్మ, రాజమ్మ, పెద్దలు మార్పు జార్జి, చేగూడి జాన్సన్, బీమవరపు అలెక్స్, మార్పు రోశయ్య, మార్పు బాలయేసు, మార్పు సుధాకర్, పిల్లి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద మృతుడు ప్రసాద్ కుటుంబానికి చేయూత



పొదిలి, మేజర్‌న్యూస్ కాటూరి పాలెంనికి చెందిన గంధం ప్రసాద్ ఫిబ్రవరి 7న ఒంగోలు– కర్నూలు రహదారిలోని అగ్రహారం సమీపములో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి శుక్రవారం ప్రసాద్ భార్య నాగ పావనిని ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. వారి ఇద్దరి పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో రు.10,000 నగదును ఫిక్సిడ్ డిపాజిట్ చేసి, మృతి చెందిన ప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేసారు. సాయం అందించిన బెల్లంకొండ విజయలక్ష్మికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పైనం మధు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్‌పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పైనం మధుబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పైనం మధుబాబు మాట్లాడుతూ నాకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి జిల్లా పిసిసి అధ్యక్షులు షేక్ సైదాకి, కొండేపి నియోజకవర్గ సీనియర్ నాయకులు బొడ్డు సతీష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు అధిష్టానం అప్పగించిన బాధ్యతను సద్వినియోగం చేసుకొని జిల్లాలో పార్టీ బలోపేతానికి, పార్టీ పునర్వైభవానికి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## అగ్ని ప్రమాదంపై అవగాహన

టంగుటూరు, మేజర్ న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామంలో గల ఐఓసీ సమీపాన బిపిఎల్ పెట్రోలు బంకు నందు అగ్ని మాపక ప్రమాదంపై అగ్ని మాపక సిబ్బంది అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ రమణారెడ్డి మాట్లా డుతూ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదం నుండి ఎలా తప్పించుకోవాలో తగిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం కరపత్రాలను పెట్రోల్ బంకు సిబ్బందికి, వాహనదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ బి.సత్య నారాయణ, బి.పాల్ బర్నబా, టి.బాలకృష్ణ, ఫైర్ మాన్ పి.యోసేబు, యస్.శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఏఎంసి చైర్మన్‌గా నియమితులైన ఇమాంసాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపిటిసి డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ను శుక్రవారం స్థానిక విశ్వనాథపురంలోని ఇమాంస క్లినిక్ లో ఉద్యోగుల సంఘం నాయకులు ముల్లా షరీఫా, టిడిపి నాయకులు షేక్ జిలాని, ముల్లా షబ్బీర్ భాష, అల్లా ప్రకాష్, షేక్ మొహమ్మద్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇమామ్ సాహెబ్‌కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఉచిత కుట్టుమిషన్ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. చీరాల మండలం తోట వారిపాలెం సచివాలయం-2లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళల్లో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. మహిళలు స్వయం శక్తితో ఉపాధిని సంపాదించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది. ఈ అవకాశాలను ఉపయోగించుకొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని అన్నారు.ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్ధన్, ఏఓఆర్డి రామకృష్ణ, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం

### ప్రారంభించిన వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: శుక్రవారం ఒంగోలు కర్నూల్ రోడ్ బైపాస్ సెంటర్లో భైరవి ఫౌండేషన్ సహకారంతో సూర్యా శ్రీ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని సూర్యా శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ స్వయంగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా మండవ మురళి కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం వేసవికాలంలో దాహార్తి తీసుకోవడానికి బాగా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ ఏరియాలో ఉన్న దినసరి కూలీలు బాటసారిలు. ఈ మజ్జిగ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్, సెక్రటరీ ఎస్కే సర్దార్ భాష, గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు, నల్లూరి శ్రీరాములు జనసేవ శ్రీనివాసులు, మేడిశెట్టి సుబ్బారావు, గొల్లపూడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ చల్లా మల్లికార్జునరావు కుమార్తె వివాహా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు


కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కాట్రగుంట తన్నీరువారిపల్లెకు చెందిన చౌకధరల దుకాణ డీలర్ చల్లా మల్లికార్జునరావు కుమార్తె రాజేశ్వరి వివాహ కార్యక్రమానికి మార్కాపురం, గిద్దలూరు, కంభం నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి ,కేపీ కొండారెడ్డి,అన్నా వెంకటరాంబాబులు పలువురు నాయకులు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోర బోయిన మురళి కృష్ణ, జడ్పిటిసి అకిదాసరి ఏడుకొండలు, వైసీపీ మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి,రేగడపల్లి, చినారికట్ల సింగిల్ విండో అధ్యక్షులు కామాసాని వెంకటేశ్వర్ రెడ్డి,ఉడుముల కాశిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీను, ఎంపిటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు,సర్పంచులు పాతకోట వెంకటరెడ్డి, పి.సిద్ధాభినబి, లక్ష్మీ వెంకటేశ్వర్లు, ప్రకాశ్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com



## గుడ్ ఫ్రైడే ప్రార్ధనల్లో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల గుడ్ ఫ్రైడ్ సందర్భంగా చీరాల లూథరన్ చర్చి జేజేపేట, విజిలిపేట నూతన చర్చ్ నందు ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కరుణామయుడైన ఏసు ప్రభువును సిలువ వేసిన గుడ్‌ఫ్రైడే రోజు, ఆతరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. జీసస్ మహోత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్లకరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం.. ఇవి జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మేరకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





# కాణిపాకం వరసిద్దుడి సన్నిధిలో ఎమ్మెల్యే దామచర్ల

### స్వామివారికి ప్రత్యేక పూజలు

ఒంగోలు,మేజర్‌న్యూస్:కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్‌లు దర్శించుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న దామచర్ల జనార్దన్‌కి పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆలయ వేద ఆశీర్వాద మండపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించిన తదుపరి, ఆలయ ఏఈవో రవీంద్రబాబు స్వామివారి పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# జాంబవంతుని విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీ ఆది జాంబవ సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో దోర్నాలలోని శ్రీశైలం వెళ్ళు రోడ్‌లో 32 అడుగుల శ్రీ ఆది జాంబవంతుని విగ్రహ భూమిపూజ కార్యక్రమాలను శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు పరమ పూజ శ్రీశ్రీశ్రీ శివ స్వామి వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హిందూ బంధువుల కోలాహలంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ మదన్ గుప్తా తెలంగాణ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు శృతి, ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు మరియు పెద్ద ఎత్తున హిందూ బంధువులు పాల్గొన్నారు. సృష్టి మూలవాస్ ఆది జాంబవనీ చరిత్ర ప్రస్తుత కాలంలోని జాంబవులకే కాక హిందూ సమాజానికి తెలియజేయవలసిన అవసరము భావితరాలకు తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంత విజయవంతంగా జరిగేటందుకు సహకరించినటువంటి హిందూ బంధువులందరికీ శ్రీఆది జాంబవ సమాజ సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దారివేముల శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు తంగిరాల శ్రీరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహులు, కోశాధికారి వాసిరెడ్డి, హరికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ తంగిరాల అశోక్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పం చాయతీ వాకా గ్రామంలో వేంచేసియున్న శ్రీసీతారాముల స్వామి వారి ఆలయము నందు జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం పాల్గొ న్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అత్తవారి కుటుంబం నుంచి రక్షణ కల్పించండి



### మీడియాతో మండవవారిపాలెం నివాసి మండవ అపర్ణ

### అపర్ణకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలి: తేళ్ల అరుణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మండవవారిపాలెం గ్రామానికి చెందిన మండవ అపర్ణ తన భర్త అత్త కుటుంబం నుండి రక్షణ కల్పించాలని కోరుతూ ఒంగోలు మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మీడియా సమావేశంలో తన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో ఆమె తనకు జరిగిన అన్యాయాన్ని వివరించింది. మండువవారి పాలెం గ్రామానికి చెందిన మండవ రామకృష్ణ అనే వ్యక్తితో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. అతను మానసికంగా సరైన వ్యక్తి కాదని, తన భర్త పెదనాన్న మండవ రామ్మోహన్రావు మాటలు వింటూ తనను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త తరపు ఆస్తి కోసం తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ భార్య భర్తలకు కాకుండా గొడవలు సృష్టించి రెండు పర్యాయాలు తనపై దాడి చేశారు. అయినా గాని తన భర్తతో జీవనం కొనసాగించడానికి మొండిగా ప్రయత్నాలు చేస్తున్న తనపై తన తండ్రి తల్లిపై దాడి చేసి గాయపరిచారని వాపోయారు. జరిగిన ఘటనలపై తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ కట్టినా కూడా వారిని ఇంత వరకు బైండ్ ఓవర్ చేయలేదని, ఎస్పీ గ్రీవెన్స్‌లో కూడా ఫిర్యాదు ఇచ్చినా ఇంత వరకు తమకు న్యాయం జరగలేదని అన్నారు. అత్త వారి కుటుంబం నుండి ప్రాణహాని ఉన్నందున తనకు రక్షణ కల్పించాలని వారిని బైండోవర్ చేయాలని ఆమె కోరింది. మహిళా అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ మండవ అపర్ణకు న్యాయం చేసేందుకు తాము ముందున్నామని, పోలీసులు కచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి బీరం అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## డీఈవో కిరణ్‌కుమార్‌కు శ్రీకృష్ణదేవరాయ సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ను శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో కలిసి శాలువా, జ్ఞాపికతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా కవులను కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి పురస్కారాలను అందిస్తూ ఉగాది కవితా మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, సాహితీవేత్తలు ఆళ్ల వెంకటేశ్వర్లు, తన్నీరు బాలాజీ, అనుముల మహేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ప్రశాంతి స్కూల్లో ఎగ్జాబిషన్

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలోని ప్రశాంతి పాఠశాలలో శనివారం నుండి ఎగ్జాబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు కరస్పాండెంట్ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్జాతీయ పుస్తక దినోత్సవం వారోత్సవాలలో భాగంగా పుట్టా బజారులోని ప్రశాంతి హైస్కూల్లో ఆర్ట్స్,క్రాఫ్ట్, బుక్స్, టి.ఎల్.యం ఎగ్జాబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ నెల 19నుండి 22 వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు.